ప్రజాజ్యోతి
భద్రాద్రి కొత్తగూడెం
సోమవారం | 25 | మార్చి | 2024 | పేజీలు: 5



## జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 24, ప్రజాజ్యోతి**

జిల్లా ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ప్రజలు ఎంతో ఆనందంగా సంతోషంతో పండుగను జరుపుకోవాలని ఆమె చెప్పారు. ఈ రంగుల హోలీ ప్రతి ఇల్లు ఆనందమయం కావాలని చెప్పారు. హోలీ ఆడిన తర్వాత కాలువలు, చెరువులు, నదులు వాగులు, వంకలకు ఈతకు వెళ్ళద్దని, సరదా మాటున ప్రమాదం పొంచి ఉందని, తల్లిదండ్రులు పిల్లలను ఈతకు వెళ్లకుండా నియంత్రణ చేయాలని కలెక్టర్ సూచించారు.

**ఉత్సాహం చాటున పొంచి ఉన్న ప్రమాదం**

**చిన్నారులు, యువకులకు అవగాహన తప్పనిసరి...!**

**అలర్ట్ గా ఉండాలని పోలీస్ శాఖ సూచన**

# ఈత జాగ్రత్త..!




2 లో

**ఇల్లందు, ప్రజాజ్యోతి**

**వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం... చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు.** వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు.. సరదా కోసం ఇంకొందరు.. ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళ్తుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. **సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా... సరదా అవుతుంది.**

## ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు: ఎస్పీ



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 24, ప్రజాజ్యోతి:**

జిల్లా ప్రజలకు మరియు పోలీస్ అధికారులు,సిబ్బందికి జిల్లా ఎస్పీ రోహిత్ రాజు ఐపిఎస్ హోలీ పండుగ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ హోలీ పండుగ ప్రజలందరి జీవితాల్లో సరికొత్త రంగులతో అనందాన్ని నింపాలని మనస్ఫూర్తిగా ఆకాంక్షించారు. ప్రతి ఒక్కరు ఈ హోలీ పండుగను కుటుంబ సభ్యులతో కలిసి ప్రశాంత వాతావరణంలో ఆనందంగా జరుపుకోవాలని సూచించారు. హోలీ పండుగ సందర్భంగా జిల్లా వ్యాప్తంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా జిల్లా పోలీసు అధికారులు మరియు సిబ్బందికి ఆదేశాలు జారీ చేయడం జరిగిందని ఈ సందర్భంగా తెలియజేసారు.

# రంగుల కేళీ... హోలీ



**మోదుగపూలు..**
**వసన్తాహేళ...**
**వసంతంలో తొలి పండుగ**
**వేడుకలకు సిద్ధమైన చిన్నా... పెద్దా...**
**సహజ రంగులే మేలు...**
**రసాయనాలతో హాని...**
**నేడే హోలీ....**

**ఇల్లందు, మార్చి 24, ప్రజా జ్యోతి:**

రంగుల పండగ రానే వచ్చింది.. శిశిరను సాగనంపుతూ వసంతానికి ఆహ్వానించే సందర్భంలో వచ్చే హెలీ వేడుకకు సమయమైంది.. ప్రకృతితో అనుబంధం పెనవేసుకున్న రంగుల కేళి హెలీ అడుకోవడానికి చిన్నా.. పెద్దా తేడా లేకుండా సిద్ధమయ్యారు.నూతన నవధాన్యాలతో తయారు చేసిన వంటకాలను మత, మతారాలకు అలంకరిస్తారు. ఊరి పొలిమేర వరకు వాయిద్యాల మధ్య ఊరేగిస్తూ తీసుకెళ్తారు. సంస్కృతి సంప్రదాయ బద్దంగా భక్తి, శ్రద్ధలతో ప్రత్యేక పూజలు చేసి దహనం చేస్తారు... సంబరాల కేళి..ఆనందాల హెలీ... స్నేహితులు.. బంధువులు.. ఆత్మీయులు.. అనురాగలను పంచుకుంటూ.. రంగులను చల్లుకునేందుకు సమాయత్తం అయ్యారు.. కాముని పూర్ణిమ.. శుక్రవారం రంగులమయం కానుంది.. పండుగకు అవసరమయ్యే

మిగతా 2 లో..

## రంగుల హోలీని పర్యావరణ హితంగా జరుపుకోండి.. సింగరేణి సీ అండ్ ఎండీ ఎన్. బలరామ్



**భద్రాద్రి కొత్తగూడెం బ్యూరో, మార్చి 24, ప్రజాజ్యోతి:**

రంగుల పండుగ హోలీని సింగరేణి ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు ఉత్సాహంగా, ఉల్లాసంగా జరుపుకోవాలని సింగరేణి సంస్థ ఛైర్మన్ , ఎండీ శ్రీ ఎన్.బలరామ్ అన్నారు. సింగరేణి ఉద్యోగులందరికీ ఆదివారం హోలీ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ పండుగ అందరి జీవితాల్లోనూ ఆనందాన్ని నింపాలని ఆకాంక్షించారు. అలాగే మనకు, పర్యావరణానికి హాని కలిగించే రసాయనిక రంగులు కాకుండా సహజ సిద్ధమైన రంగులతో పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని సూచించారు.

# ఈత... జాగ్రత్త..!

**ఇల్లందు, మార్చి 24, ప్రజాజ్యోతి:** వేసవిలో స్విమ్మింగ్ పూల్ లు, చెరువులు, నీటి కుంటలు, వాగులు, వంకల్లో పిల్లలు ఈత కొట్టుతుండడం సహజం... చిన్నారుల నుండి యువకులు, పెద్దల దాకా సంతోషంగా కేరింతలు కొడుతూ ఈదేస్తుంటారు. వీరిలో తాపం తీర్చుకోవడానికి కొందరు సరదా కోసం ఇంకొందరు ఈత నేర్చుకోవడానికి మరికొందరు వెళుతుంటారు. అయితే సరదా మాటున పొంచి ఉన్న ప్రమాదాన్ని గ్రహించకుండా నీటిలో దిగడం వల్ల చాలామంది ప్రాణాలు కోల్పోతున్నారు. ప్రతి ఏటా ఎంతోమంది వారి విలువైన జీవితాలు నీటిలో కలిసిపోతూ వారి తల్లిదండ్రులకు తీరని దుఃఖాన్ని మిగిలిస్తున్నారు. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలకు నీటి పట్ల అవగాహన పెంచాల్సిన అవసరం ఎంతైనా ఉంది. సరైన జాగ్రత్తలతోనే ఈతకు వెళ్లేలా చూడాల్సి ఉంటుంది. నీటి లోతు తెలియకుండా వాగులు, వంకలు, చెరువుల్లో దిగకుండా చూసుకోవాలి. అప్పుడే ఈత విషాదం కాకుండా... సరదా అవుతుంది. వేసవికాలంలో సరదా కోసం ఈతకు వెళ్లడంతో తల్లిదండ్రులకు గుండె కోతగా మారుతుంది. ఈ వేసవికాలంలోనే పదుల సంఖ్యలో చిన్నారులు, యువత సరదాగా ఈత కోసం వెళ్లి నదులు, చెరువులు, బావుల్లో జలసమాధి అవుతున్న ఘటనలు లేకపోలేదు. ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా సగటు ఉష్ణోగ్రతలకంటే అధికంగా నమోదు కావడంతో వేసవి సెలవుల్లో సేద తీరేందుకు యువత, చిన్నారులు నది తీర ప్రాంతాలు, చెరువులు,





బావుల వైపు ఈత కోసం వెళుతుంటారు. ఈతకు వెళ్లే వారందరికీ తాము వెళ్లే జలాశయం, వాగులు, వంకలు, చెరువులు, కాలువలలో ఉండే బండరాళ్లు లోతైన నూతులు తెలియకపోవటం వల్ల ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్నాయని స్థానికులు, ప్రత్యక్ష సాక్షులు చెబుతున్నారు. ఇక తల్లిదండ్రులకు నీటిగా గండాలు నిద్ర లేకుండా చేస్తున్నాయి.

### క్షణకాలంలో...

ఈత విషయంలో క్షణకాలంలో ప్రాణాలు కోల్పోతుంటారు. చాలా ప్రమాదాల్లో బాధితుడి ప్రాణాలు కాపాడడానికి కొంత సమయం ఉంటుంది. దీనిని వైద్య పరిభాషలో గోల్డెన్ అవర్ అంటారు. కానీ నీటిలో మునిగిపోతున్న వారికి ఈ అవకాశం లేదు. నీటిలో మునిగిన వ్యక్తి 2, 3 నిమిషాల కంటే ఎక్కువ సేపు గాలి పీల్చుకోకుండా ఉండలేడు. ఈలోపు ప్రాణాలు కాపాడుకునేందుకు మూడుసార్లు పైకి లేస్తాడని ఇలా జరిగే సమయంలోనే ఎవరైనా గుర్తించి కాపాడితే బయటపడతాడని ఆ తర్వాత బయటకు తీసిన ప్రాణాలు మిగిలే అవకాశాలు తక్కువని వైద్యులు చెబుతున్నారు.

### అప్రమత్తత అవసరం

వేసవి మొదలైందంటే చాలు పాఠశాల విద్యార్థులకు ఒంటి పూట బడులు ప్రారంభమవుతాయి. మధ్యాహ్నం నుండి ఖాళీగా ఉండే పిల్లలు దగ్గర లోని చెరువులు, వాగులు, వంకలు, బావుల వద్దకు ఈతకు వెళ్తుంటారు. వీరిలో చాలామంది వారికి ఈత రాకపోయినా స్నేహితులు దిగారనో.. ఏమీ కాదన్నా ధీమాతోనే నీటిలో దిగుతుంటారు. ఇవే ప్రమాదాలకు కారణమవుతుంటాయి. ఇలా జరగకుండా తల్లిదండ్రులు పిల్లలపై నిఘా వేసి ఉంచాలి. ఈత వచ్చిన వారితోనే పిల్లలను పంపించాలి. తప్పనిసరిగా ట్యూబ్ లు, లైఫ్ జాకెట్లు, సేఫ్టీ రింగ్ లు దరించేలా చూడాలి. ఫిట్స్ ఉన్న పిల్లలను సాధ్యమైనంత వరకు నీటి వద్దకు పంపించవద్దు.

### జాగ్రత్తలు ఇలా..

నిపుణులైనా శిక్షకుల వద్ద అన్ని సౌకర్యాలు ఉన్న స్విమ్మింగ్ పూల్ లో ఈత నేర్పించాలి. చిన్నారులను స్విమ్మింగ్ పూల్ వద్ద ఒంటరిగా వదిలి ఉండకూడదు. సేఫ్టీ రింగ్స్, రోప్ అందుబాటులో ఉన్నాయో లేదో చూసుకోవాలి. ఫిట్స్, గుండె జబ్బులు వంటి ఆరోగ్య సమస్యలు ఉన్నవారు ఈతకు వెళ్ళరాదు. వాంతులు, జ్వరం వంటివి ఉన్నప్పుడు స్విమ్మింగ్ చేయకూడదు. పురాతన బావులు, చెరువుల్లో కర్రలు, రాళ్లు ఉంటాయి. తొందరపడి దూకితే అవి పొడుచుకొని మృత్యువాత పడే అవకాశం ఉంది. సెలవులు ముగిసే వరకు పిల్లలను ఒక కంట కనిపెట్టడం మంచిది. పిల్లలు పోటీలు పడి కాలువలు, బావుల్లో దూకడం, ఒకరినొకరు నీటిలో ముంచుకోవడం, దాగుడుమూతలు ఆడడం వంటివి చేయకుండా చూసుకోవాలి. నీటి ప్రవాహం అధికంగా ఉన్న చోట ఈత కొట్టరాదు. నడుము లోతు నీరు ఉండి ప్రవాహం లేని చోట మాత్రమే నేర్చుకోవాలి. ఈత కొట్టే సమయంలో వర్షం పడితే బయటకు రావాలి.

## ఈత సరదా విషాదం కాకూడదు

### ఎన్. చంద్ర భాను, డీఎస్పీ ఇల్లందు



వేసవికాలం పాఠశాలలు, కళాశాలలకు సెలవులు ఇవ్వడంతో తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలి. ఈత సరదా కుటుంబాలలో విషాదం కాకూడదు. పిల్లలు ఎండ వేడి నుండి సేద తీరేందుకు ఈత కొరకు జలాశయాలు, చెరువులు,కాలువలు, కుంటలు, వాగుల వద్దకు వెళ్లి ప్రమాదాల బారిన పడే అవకాశం ఉంది. ప్రమాదాలను గుర్తించి తమ పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలి. ఈతరాని వారు తల్లిదండ్రుల సమక్షంలోనే నేర్చుకోవాలి. ఏది ఏమైనా వేసవికాలం పూర్తి అయ్యేంత వరకు పిల్లల పట్ల జాగ్రత్తలు వహించడం తప్పనిసరి.


# రంగుల కేళీ... హోలీ

(మొదటి పేజీ తరువాయి)

వివిధ రకాల రంగులు చల్లుకుంటారు...కుడుకల పేర్లు..చక్కెర బెండ్లు ఒకరినొకరు పంచుకుంటారు. హెూలీ అనేది రంగుల పండగ.. హిందువుల వసంత కాలంలో వచ్చే ఈపండుగను భారత దేశంలోనే కాకుండా నేపాల్, బంగ్లాదేశ్, ప్రవాస భారతీయులు సైతం జరుపుకుంటారు. పశ్చిమ బెంగాల్, బంగ్లాదేశ్‌లలో ఈపండుగను దోల్ యాత్ర, బసంత-ఉత్సబ్ అని అంటారు. హెూలీ పండుగను బ్రాబ్ ప్రాంతంలో భగవంతుడైన కృష్ణునికి సంబందిత ప్రదేశాలైన మధుర, బృందావనం, నందగాల్, బర్సానాలలో ఎంతో ఘనంగా జరుపుకుంటారు. దుల్ హేతి,దులంది, దులేంది అని కూడా పిలిచే ముఖ్యమైన రోజు హెూలీ ఉత్సవం రోజున ప్రజలు రంగుల పొడిని, రంగు నీళ్లను ఒకరిపై ఒకరు జల్లుకుంటూ సంతోషంగా గడుపుతారు. హెూలీ ముందు



రోజున హిరణ్యకశ్యుని చెల్లెలైన హెూలీక అనే రాక్షసి బొమ్మకు నిప్పంటిస్తుంది. దీనిని హెూలీక దాహన్, చోటి హెూలీ అని కూడా అంటారు. హిరణ్యకశకుని చెల్లెలు హెూలీక అనే రాక్షసి ప్రహ్లాదుడిని మంటలలో వేసినప్పుడు దైవా లీలలతో తప్పించుకుంటాడు. అందుకే భోగి మంటలు అంటిస్తారు. హెూళిక ఈ మంటలలో దహనమవుతుంది. కానీ విష్ణువు కు పరమ భక్తుడైన ప్రహ్లాదుడు, అతని అపార భక్తి తో ఎలాంటి గాయాలు కాకుండా తప్పించు కుంటాడు. మన రాష్ట్రంలో హెూలీక దహన్ ను కామ దహనం అంటారు. ఇది సాధారణంగా శీతాకాలం చివర్లో ఫిబ్రవరి, మార్చి నెలల తదుపరి వారాల్లో వచ్చే చివరి



ఫాల్గుణ మాసం పౌర్ణమి రోజున జరుపుకుంటారు. వయసుతో సంబంధం లేకుండా చిన్నా. పెద్దాలందరు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకుంటారు. చిన్నారుల కోసం మార్కెట్ లో వారి అభిరుచికి తగ్గట్టుగా పలు బొమ్మ స్ప్రేయర్లు పిల్లలను అమితంగా ఆకట్టుకుంటున్నాయి. పట్టణానికి చెందిన రంగుల వ్యాపారులు పెద్ద ఎత్తున రంగుల దుకాణాలను ఏర్పాటు చేయడం జరుగుతుంది... హెూలీ పండుగను సంప్రదాయబద్ధంగా జరుపుకోవాలని, రసాయన రంగులతో జాగ్రత్తగా ఉండాలని కంటి వైద్య నిపుణులు సూచిస్తున్నారు. పూర్వం సహృదయంలో గులాల్,పూల రేకులు ఉపయోగించి ప్రకృతి సిద్ధమైన రంగులను వాడేవారు. కానీ నేడు పండుగ స్వరూపం మరచి కృత్రిమ రంగులతో హెూలీ జరుపుకుంటున్నారు. ఏది ఏమైనా గత 2 సంవత్సరాల నుంచి కరోనా వల్ల చిన్నా.. పెద్దలు హెూలీ పండుగను సంతోషంగా జరుపుకోలేక పోయారు. ఈసారి కరోనా ప్రభావం లేకపోవడం వల్ల హెూలీ పండుగను ఎంతో ఆనందంగా జరిపేందుకు ఉత్సహం చూపుతున్న విషయం వాస్తవం...

# జిల్లా స్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన

బూర్గంపాడు మార్చి, 24 ప్రజాజ్యోతి

బూర్గంపాడు మండల పరిధిలోని స్థానిక సారపాక బ్రిలియంట్ జూనియర్ కాలేజ్ వారి ఆధ్వర్యంలో లో ఆదివారం నిర్వహించిన జిల్లాస్థాయి ఎంసెట్ మోడల్ పరీక్షకు అనూహ్య స్పందన లభించింది. వివిధ కాలేజీల్లో చదువుతున్న ప్రభుత్వ మరియు ప్రైవేటు కాలేజీల విద్యార్థులు 63 మంది ఈ మోడల్ పరీక్షకు హాజరై తమ ప్రతిభను చాటుకున్నారు. బి.ఎన్.ఆర్ ఎంసెట్ మోడల్ పరీక్ష నిర్వహించి మారుమూల ప్రాంత విద్యార్థులకు పరీక్ష పై అవగాహన కల్పించడం ఎంతో సంతోషంగా ఉందని విద్యార్థుల తల్లితండ్రులు బి.ఎన్.ఆర్ సార్ ని ఎంతగానో కొనియాడారు, ఈ మోడల్ పరీక్షకు అధిక సంఖ్యలో బైపిసి గ్రూపు విద్యార్థినులు హాజరయ్యారు ఈ సందర్భంగా బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎన్.ఆర్ మాట్లాడుతూ విద్యార్థులకు పరీక్షపై అవగాహన కల్పించి వారిలో ప్రతిభ ను ప్రోత్సహించేందుకు ఈ మోడల్ పరీక్షలు నిర్వహించామన్నారు ఎంసెట్ పరీక్ష రాసే గ్రామీణ ఏజెన్సీ విద్యార్థులకు మ్యాథ్స్ సైన్స్ సబ్జెక్టులలో



మరింత పట్టు సాధించేలా ఈ పరీక్ష ఉపయోగ పడుతుందని తెలియజేశారు ఇంకా ఎంసెట్ కోచింగ్ తీసుకోవాలనుకునే విద్యార్థులకు బ్రిలియంట్ ఎంసెట్ కోచింగ్ వారు ఎంసెట్ క్రాష్ కోర్స్ నిర్వహించనున్నారు. ఈ అవకాశాన్ని విద్యార్థులు సద్వినియోగం చేసుకోగలరని ఆయన తెలియజేసారు, ప్రస్తుత పోటీ ప్రపంచంలో విజయం సాధించాలంటే విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని మీరంతా డాక్టర్లు ఇంజనీర్లు అయి తమ దేశానికి తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఆయన కోరారు ఈ ఎంసెట్ మోడల్ పరీక్ష ఫలితాలను ఈనెల 28వ తేదీన తెలియజేస్తామని బి.ఎన్.ఆర్ ఒక ప్రకటనలో తెలిపారు ఈ కార్యక్రమంలో బ్రిలియంట్ విద్యాసంస్థల చైర్మన్ బి.ఎన్ ఆర్, అధ్యాపకులు, విద్యార్థులు తల్లితండ్రులు పాల్గొన్నారు.

# గోటి తలంబ్రాలతో భద్రాచలం వరకు పాదయాత్ర



పినపాక, మార్చి 24, ప్రజాజ్యోతి

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి వారి నవమి కళ్యాణానికి గాను పినపాక మండలం జానంపేట హనుమాన్ ఆలయం నుండి గోటితో ఒలిచిన గోటి తలంబ్రాలతో ఆదివారం పాదయాత్రగా భక్తజనం బయలుదేరారు. గత 10 సంవత్సరాల నుండి గోటి తలంబ్రాలు వలిచి భద్రాచలం వరకు పాదయాత్రగా వెళ్లి దేవస్థానంలో అందిస్తామని తెలియజేశారు. జైశ్రీరామ్ నినాదాలు చేస్తూ తలపై తలంబ్రాలు పెట్టుకొని మండుటెండను సైతం లెక్కచేయకుండా భక్తులు పాదయాత్రగా బయలుదేరారు.

# సీనియర్ పాత్రికేయులు జగన్నాథరాజు మృతి



మణుగూరు, మార్చి 24, ప్రజాజ్యోతి

సీనియర్ పాత్రికేయులు పీపుల్స్ డైరీ దినపత్రిక రిపోర్టర్, టియుడబ్ల్యూజే (టీజేఎఫ్) జిల్లా కమిటీ సభ్యులు కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ ఆదివారం హైదరాబాదులోని మెడిలైఫ్ హాస్పటల్లో తుదిశ్వాస విడిచారు. వివరాల్లోకి వెళితే మందపాటి జగన్నాథరాజు గత కొంతకాలంగా లివర్ సంబంధిత వ్యాధితో ఇబ్బంది పడుతున్నారు. ఈ నెల 13వ తేదీన భద్రాచలంలో నిక్ కిమ్స్ ఆసుపత్రిలో వైద్య సేవలు నిర్వహించారు. పరిస్థితి విషమించడంతో అక్కడి వైద్యులు సలహాల మేరకు హైదరాబాద్ ఆస్పత్రికి తరలించారు. పది రోజుల పాటు మృత్యువుతో పోరాడిన ఆయన ఆదివారం ఉదయం శివైక్యం చెందారు. ఆయన ఆంధ్రజ్యోతి, ఆంధ్రప్రభ, తదితర ప్రముఖ పత్రికల్లో సేవలందించారు. ఆయనకు భార్య, కొడుకు, కూతురు ఉన్నారు. నేటి ఉదయం శివలింగాపురంలోనే ఆయన స్వగృహం నందు అంత్యక్రియలు నిర్వహించనున్నారు.

# ప్రాణం తీసిన ఈత సరదా



పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:

ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి ఒకరు మృతి చెందిన సంఘటన పాల్వంచ మండల పరిధి పాండురంగాపురంలో చోటుచేసుకుంది. పాండురంగాపురం హైస్కూల్ విద్యార్థి, పాత సూరారం గ్రామ నివాసి జక్కుల సంపత్ ప్రస్తుతం పదవ తరగతి పరీక్షలు రాస్తున్నాడు. ఆదివారం సెలవు కావడంతో చెరువులో ఈతకు వెళ్లి ప్రమాదవశాత్తు చెరువులో మునిగి మరణించాడు. విద్యార్థి మృతదేహాన్ని కొత్తగూడెం శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు సందర్శించి కుటుంబాన్ని పరామర్శించారు. ఆయనతో పాటు సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు విశ్వనాథం, పట్టణ కార్యదర్శి పూర్ణ, పాఠశాల అధ్యాపక బృందం, విద్యార్థులు పాత సూరారం గ్రామస్తులు పాల్గొన్నారు.

# హోలీ శుభాకాంక్షలు




టేకులపల్లి, మార్చి 24, ప్రజాజ్యోతి:

మండల ప్రజలకు టేకులపల్లి సీఐ తాటిపాముల సురేష్, ఎస్ఐ షేక్ సయ్యద్ రహఫ్, బోడ్డు ఎస్సై శ్రీకాంత్ లు హోలీ శుభాకాంక్షలు తెలిపారు. మద్యం తాగి, ద్విచక్ర వాహనంపై త్రిబుల్ రైడింగ్, ఓవర్ స్పీడ్, సెంట్లు కొట్టుడు, ఇత రులతో గొడవ పెట్టుకోవడం అవాంఛనీయ ఘటనలు జరగకుండా హోలీని ఆనందంగా జరుపుకోవాలని తెలిపారు.

# నిరుపేద మహిళలకు చీరల పంపిణీ





పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:

సినీ నటుడు గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ జన్మదిన వేడుకలలో భాగంగా చేపడుతున్న వారోత్సవాల సందర్భంగా పాల్వంచ మెగా ఫ్యాన్స్ అధ్యక్షుడు ఖాసీం ఆధ్వర్యంలో ఆదివారం పాల్వంచ మండల పరిధి ఉల్వనూరులో నిరుపేద మహిళలకు చీరల పంపిణీ చేశారు. అనంతరం ఖాసిం మాట్లాడుతూ..రామ్ చరణ్ ఇలాంటి పుట్టినరోజులు ఎన్నో జరుపుకోవాలని, నిండు నూరేళ్ల ఆరోగ్యంతో ఉండాలని మనస్ఫూర్తిగా ఆ దేవుని కోరుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో భాష, మస్తాన్, హరీష్, జాన్, సిద్ధు, బాలాజీ, షరీఫ్, అజారుద్దీన్, రసూల్, మోలా తదితరులు పాల్గొన్నారు.


# ఆలయాల్లో భక్తుల సందడి



అశ్వారావుపేట, మార్చి 24, ప్రజా జ్యోతి:

మండలంలోని పలు అమ్మవారి ఆలయాలు ఆదివారం భక్తులతో పోటెత్తాయి వేదాంతపురం అటవీ ప్రాంతంలోని గంగానమ్మ తల్లిని దర్శించుకున్న భక్తులు ఆలయంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. బండారు గుంపు గ్రామశివారులో కొలువుతీరిన సమ్మక్క సారలమ్మ, వినాయకపురం లోనే చిలకలగండి ముత్యాలమ్మతల్లి, మహిమాన్వితమైన గుబ్బల మంగమ్మ తల్లి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి.

# మూగజీవిని కాపాడిన ఫైర్ సిబ్బంది





పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:

పాల్వంచ పట్టణ పరిధి రామ్ నగర్ లో వాడుక లో లేని బావి లో పడిపోయి ప్రాణాపాయ స్థితిలో ఉన్న వీధి కుక్క ను కాపాడాలని జంతు ప్రేమికురాలు యామిని లక్ష్మీ ఇచ్చిన సమాచారంతో కొత్తగూడెం ఫైర్ సిబ్బంది, స్థానిక మహిళలు కలిసి బావి లో ఉన్న కుక్క ను బయటికి తీసి ఆ మూగజీవి ప్రాణం కాపాడారు. ఇలా ప్రమాదకరమైన బావుల మీద అధికారులు దృష్టి పెట్టి, వాటిని మూసేయించడం చాలా అవసరం అని జంతు ప్రేమికులు కోరుతున్నారు.

# బ్రహ్మోత్సవాలకు అందుబాటులో ఆన్లైన్ టికెట్స్

**భద్రాచలం టౌన్, మార్చి 24, ప్రజాజ్యోతి:**

భద్రాచల దేవస్థానములో ఏప్రిల్ 23వ తేదీ వరకు జరగనున్న శ్రీరామనవమి బ్రహ్మోత్సవాల్లో భాగంగా 17 వ తేదీ తిరు కళ్యాణ మహోత్సవం 18వ తేదీ స్వామివారి పట్టాభిషేకం మహోత్సవం వీక్షించగల భక్తులు సౌకర్యార్థమై నేరుగా ఆన్లైన్ ద్వారా సెక్టార్ టికెట్లు ముందస్తుగా పొందుటకు అవకాశం కల్పించినట్లు కార్యనిర్వాహణాధికారి ఎల్ రమాదేవి ప్రకటనలో తెలిపారు. సెక్టర్ టిక్కెట్ల రుసుము కళ్యాణ మహోత్సవానికి 7,500 రూ/ ( ఉభయ దాతలు ) 2500రూ, 2000 రూ, 300 రూ, 150రూ,



పట్టాభిషేకానికి 1500 రూ, 500 రూ, 100 రూ, ఏప్రిల్ 1వ తేదీ నుండి నేరుగా సెక్టార్ టికెట్లు ఆలయం వద్ద మెయిన్స్ టికెట్ కౌంటర్ , తానిషా కళ్యాణ మండపం ( సిఆర్ఓ ), బ్రిడ్జి పాయింట్ ( సిఆర్ఓ ), ఆర్డిఓ కార్యాలయం విక్రయించనున్నట్లు తెలిపారు. ఈ ఉత్సవాలకు విచ్చేయుటకు అవకాశం లేదు భక్తులు సౌకర్యార్థమే గత సంవత్సరం వలె పరోక్షంగా భక్తులు వారి గోత్రనామాలతో కళ్యాణం జరిపించుటకు పరోక్ష సేవలు 5000 /-రూ, 1,116/- రూ ఆన్లైన్లో అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. సెక్టార్ టికెట్స్, పరోక్ష సేవ లను https/ bhadradritemple. telangana. gov. in లో మార్చి 20 తేదీ నుండి బుకింగ్ చేసుకోవడానికి సదుపాయం కల్పించారు. ఆన్లైన్ నందు సెక్టార్ టికెట్లు బుక్ చేసుకున్న భక్తులు ఏప్రిల్ 1వ తేదీ ఉదయం 11 గంటల నుండి 17వ తేదీ ఉదయం 6 గంటల వరకు దేవస్థానం తానిషా కళ్యాణ మండపం కార్యాలయంలో ఒరిజినల్ గుర్తింపు కార్డు చూపించి టికెట్లు పొందవచ్చునని తెలిపారు.

# వైభవంగా గుడిపాడు వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం

**- పూజల్లో పాల్గొన్న డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**

**పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:**

పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని గుడిపాడు గ్రామంలో వున్న శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మోక్ష వేంకటేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రతి సంవత్సరం ఫాల్గుణ మాసంలో హోలీ పర్వదినం ముందు రోజు జరిగే కల్యాణాన్ని ఆదివారం జరిపారు. కళ్యాణ మహోత్సవంలో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు పాల్గొని పూజలు జరిపారు. ఈ సందర్భంగా కల్యాణానికి విచ్చేసిన కొత్వాల శ్రీనివాసరావును నిర్వాహకులు ఆరేం ప్రశాంత్ శాలువా, బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆరేం ప్రశాంత్, పైడి వెంకటేశ్వరరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, వజ్జల రాము,



గండు భరత్, ఉండేటి శాంతివర్ధన్, చెన్నూరి రాము, సున్నం వరలక్ష్మి, రాజులు తదితరులు పాల్గొన్నారు.

# సఖి జాతీయ మహిళా మండలి ఆధ్వర్యంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



**భద్రాచలం టౌన్, మార్చి 24, ప్రజాజ్యోతి:**

అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భద్రాచలంలోని సఖీ జాతీయ మహిళా మండలి సోదరీమణులు కంకణం కట్టుకొని అన్నితామై వ్యవహరించి ఈ ప్రోగ్రామ్ ను సక్సెస్ చేసినందుకు వారికి ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేసు న్నానన్నారు. భద్రాచలం సఖి జాతీయ మహిళా మండలి సభ్యులు యాసం ఈశ్వరి, దాసరి బేబీ, కుంజా రమాదేవి, కొమరం నిర్మల, తోలెం సంధ్య, భూక్యా హేమలత, నిత్యపాటి శాంతి కుమారి అద్భుతంగా ఈ ప్రోగ్రాంను విజయవంతం చేసినారు. నాలుగు నిరుపేద కుటుంబాలకు బియ్యము, నిత్యవసర వస్తువులు, కూరగాయలు అందజేసినారు. భద్రాచలం నియోజకవర్గం లో 8 కుటుంబాలకు బియ్యము నిత్యవసర వస్తువులు మెడిసిన్ అందజేయడం జరిగినదని ఫౌండర్ అండ్ చైర్మన్ నరాల సత్యనారాయణ తెలియజేశారు. 29 రాష్ట్రాలలో సఖీ జాతీయ మహిళా మండలి ముందుకు పోతుందని, నాలుగు దేశాలలో కూడా సఖీ జాతీయ మహిళా మండలి వ్యాపించినదని నరాల సత్యనారాయణ తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో నేషనల్ ప్రెసిడెంట్ ఇటికాల మాధవి, నేషనల్ జనరల్ సెక్రటరీ రాగం కుసుమ, నేషనల్ కోఆర్డినేటర్ మంచి కంటి నాగమణి, నేషనల్ కన్వీనర్ కనగంటి నాగమణి, నేషనల్ కో కన్వీనర్ దండిపూడి గిరిజ, నేషనల్ వర్కింగ్ ప్రెసిడెంట్, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇంచార్జ్ అనికా గౌరీ, నేషనల్ కమిటీ సభ్యులు సిహెచ్ నాగమణి, దిరిశాల ఉమా, నేషనల్ సెక్రటరీ పూజారి జ్యోతి, రాష్ట్ర ఉపాధ్యక్షులు అనగంటి లక్ష్మి, ఉపేంద్ర, రత్నమాల, నేషనల్ వైస్ ప్రెసిడెంట్ మాలోతు సువర్ణ, రాష్ట్ర ఆర్గనైజేషన్ సెక్రటరీ దేరంగుల సుజాత, రేణుక, ప్రసన్న, భవాని, అక్షయ, బేబీ రాష్ట్ర ఉపాధ్యక్షురాలు మంగాదేవి, జిల్లా సెక్రటరీ షేక్ షాహిన్, జిల్లా ఉపాధ్యక్షురాలు సంధ్య , సత్యవేణి, నాగరత్నం తదితరులు పాల్గొన్నారు.

# మండల ప్రజలకు హోలీ పండుగ శుభాకాంక్షలు జెడ్పీటీసీ

**బూర్గంపహాడ్, మార్చి 24, ప్రజాజ్యోతి:**



బూర్గంపహాడ్ మండల ప్రజలకు ప్రజాప్రతినిధులకు, నాయకులకు కార్యకర్తలకు, అభిమానులకు, బూర్గంపాడు మండల జడ్పిటిసి శ్రీమతి కామిరెడ్డి శ్రీలత హోలీ పర్వదిన శుభాకాంక్షలు తెలుపు తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రకృతి అనేక రంగులతో సింగారించునే సమయం ఆదే వసం తోత్సవం హెూలీ పర్వదినం అని హెూలీ మన జీవితాలలో ఆనంద పరిమళాలను సుఖ సంతోషా శాంతి సౌభాగ్య విజయాలను నింపాలని మనసారా కోరుతున్నట్లు ఆమె తెలిపారు. హెూలీ రంగుల వేదజల్లక అని సహజ సిద్ధం రంగులను వాడుతూ అన్ని రకాల జాగ్రత్తలు పాటిస్తూ పిల్ల పాపలతో కుటుంబ సమేతంగా సంతోషాలతో హెూలీ పండుగను జరుపుకోవాలని ఆమె తెలిపారు.

# కెఓసి కార్మికుల సమస్యలు పరిష్కరించాలి



**టేకులపల్లి, మార్చి 24, ప్రజాజ్యోతి:**

సింగరేణి సంస్థ ఇల్లందు ఏరియాలోని కేఓసిలో కార్మికులు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కారించాలని సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయుసి) బ్రాంచ్ కార్యదర్శి యండి నజీర్ అహ్మద్ కోరారు. ఆదివారం ఏఐటియుసి ఆధ్వర్యంలో కార్మికులకు నెలవారీ ఇన్సేంటీయూ పునరుద్ధరించాలని పిఓ కార్యాలయం ముందు ఆందోళన చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సింగరేణికి తలమానికంగా నిలిచిన కెఓసి అధిక లాభాలను అర్జిస్తున్నప్పటికీ కార్మికుల సమస్యలపై యాజమాన్యం చిన్న చూపుచూస్తున్నదని ఆవేదన వ్యక్తంచేశారు. సుమారు రూ. 600 కోట్ల లాభాలు సాధించిన కెఓసిలో కార్మికులకు నెలవారీ ఇన్సేంటీయూ లెకపోవడం దారుణమన్నారు. యాజమాన్యం ప్లేడే లను ఎన్ మైనేస్-1 చెప్పి కొతలు విధించే ఉత్తర్వులు ఉంటే స్థానిక కెఓసి యాజమాన్యం ఎన్ మైనేస్-2 చేసి కార్మికుల కడుపు కొట్టుతున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. పిట్ -1 ప్రాంతంలో శుద్ధ నీటి ఆర్ఓ ప్లాంట్ ఏర్పాటు చేయడంలో జాప్యం జరుగు తుందని, సత్వరమే శుద్ధ నీటి ప్లాంటును ఏర్పాటు చేసి కార్మికులకు స్వచ్ఛమైన నీరు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని ఇంచార్జి మేనేజర్ కెఎస్ఎన్ రాజు కు అందజేశారు. ఈ కార్యక్రమంలో బ్రాంచ్ సహాయ కార్యదర్శి కొంగర వెంకటేశ్వర్లు, బిసి సంఘం ఉపాధ్యక్షులు ఎస్వీఎస్ఎన్ రాజు, పిట్ సహాయ కార్యదర్శి షేక్ సర్వర్, వేంగళ రవి, సామల శ్రీనివాస్, పవన్ కుమార్, వెంకటపర్సయ్య, కనకరాజు, భావ్ సింగ్, కిషోర్, జాన్ మహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

# వీధి లైట్ల మరమ్మత్తులు

**ఇల్లందు, మార్చి 24, ప్రజాజ్యోతి:**

మున్సిపల్ పరిధిలోని 13వ వార్డులో ఆదివారం కౌన్సిలర్ కడకంచి పద్మ వీధి లైట్లను మరమ్మద్దులు చేయించడం జరిగింది. వార్డులో ఎక్కడ వీధి లైట్ల సమస్య ఉందో అక్కడ నూతన వీధి లైట్లను ఏర్పాటు చేయడం జరిగిందని కౌన్సిలర్ తెలిపారు.



# నీరు లేక పల్లె కన్నీరు

- నీటి కష్టాలు తీరేనా
- ప్రజల కష్టాలు కొనసాగేనా





**టేకులపల్లి, మార్చి 24, ప్రజాజ్యోతి:** మండలంలోని బేతంపూడి గ్రామ పంచాయతీలోని చేతి బోరింగ్ పంపు లు రిపేర్ లో ఉండడం వల్ల ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారు. సంబందిత అధికారులు ఎవరూ లేకపోవడంతో ఎవరికి చెప్పాలో తెలియక ప్రజలు అయోమయానికి గురవుతున్నారు. ప్రజలు బేతంపూడి గ్రామపంచాయతీ కార్యదర్శి మీనా కుమారికి నీటి సమస్యను దృష్టికి తీసుకెళ్లగా ఇదో చేస్తాం.. అగో చేస్తామని కాలయాపన చేస్తున్నారే తప్ప సమస్యను పరిష్కారించడంలో పూర్తిగా విఫలం చెందారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 3 నెలల నుంచి అధికారుల తీరు ఇదే విదంగా ఉండడంతో ప్రజలు సైతం కొంత అసహనానికి గురవుతున్నట్లు తెలుస్తుంది. కనీసం మంచినీరు అందించే బోర్ల సమస్యను స్పెషల్ అధికారి దృష్టికి తీసుకెళదామని నెంబర్ ఇవ్వమని అడగగా ఎవరు ఇవ్వకపోవడం ఏమిటో అర్థం కానీ పరిస్థితి. అధికారులు డ్యూటీ చేయడానికి వస్తున్నారా, నామ్ కేమిటి నా పని ఎదో మొక్కుబడిగా చేస్తామనే ధోరణిలో ఉన్నట్టు సమాచారం. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి నీటి సమస్యను పరిష్కారించాలని డిమాండ్ చేస్తున్నారు.

# కాంగ్రెస్ పార్టీతోనే దళిత, బహుజనులకు న్యాయం

- కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా కార్యదర్శి బోడ దివ్య



**బూర్గంపహాడ్, మార్చి 24, ప్రజాజ్యోతి:** కాంగ్రెస్ పార్టీ తోనే దళితబహుజనులకు న్యాయం జరుగుతుందని కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కార్యదర్శి బోడ దివ్యఅన్నారు. మండలంలోని కృష్ణ సాగర్ గ్రామంలో మహిళ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా దివ్య మాట్లాడుతూ రాష్ట్రంలోని పెద్దపల్లి, నాగర్ కర్నూల్ ఎంపి స్థానాలను మాలలకు కేటాయించినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. మాలలు మొదటినుంచి కాంగ్రెస్ పార్టీ వెన్నంటే ఉన్నారని ఈనేపథ్యంలో దళిత గిరిజన బలహీనవ ర్గాలకు వారికి కార్పొరేషన్లు ఏర్పాటు చేసి అభివృద్ధి చేస్తున్నారని అన్నారు.

ఈపార్లమెంట్ ఎన్నికల్లో మూడు ఎస్సీరిజర్వు స్థానాలు ఉంటే బిఆర్ఎస్, బిజెపిలు మాలలకు ఒక్కసీటు కేటాయించలేదని కేవలం కాంగ్రెస్ పార్టీ ఇద్దరికి అవకాశం ఇచ్చిందన్నారు. ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు మందకృష్ణ మాదిగ బిజెపికి మద్దతిస్తూ కాంగ్రెస్ పార్టీని సీట్లు అడగటం హాస్యాస్పదం అన్నారు. అలాగే వెంకటస్వామి, మల్లు రవి కుటుంబాల మీద విమర్శలు చేయ డాన్ని ఖండిస్తున్నామన్నారు. మనువాదుల చేతిలో మందకృష్ణ కీలుబొమ్మ అయ్యారన్నారు. దళిత ప్రజానీకం మందకృష్ణ, బిజెపి నిజస్వరూపం గ్రహించాలని కోరారు. ఎస్సీ ,ఎస్టీ ,బీసీ, మైనారిటీల అభివృద్ధి కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే చిన్నక్క ఈ అనసూర్య, జి సామ్రాజ్యం బి చంద్రకళ జి రాణి జి జేసింత, మాధవి, వై మేరీ, రాజమ్మ, దివ్య, మరియమ్మ తదితరులు పాల్గొన్నారు.

# భద్రాద్రిలో రేపు డోలోత్సవం, వసంతోత్సవం

**భద్రాచలం టౌన్, మార్చి 24, ప్రజాజ్యోతి:**

**వేడుకల నిర్వహణకు నేడు అంకురారోపణం**




హోలీ పౌర్ణమిని పురస్కరించుకొని భద్రాచలం సీతారామచంద్రస్వామి ఆలయంలో సోమవారం డోలోత్సవం, వసంతోత్సవం వేడుకలను ఘనంగా నిర్వహించనున్నారు. ఈ క్రమంలో వేడుకల నిర్వహణకు ఆలయంలో ఆదివారం అంకురారోపణం చేయనున్నారు. ఏప్రిల్ 17వ తేదీన శ్రీరామ నవమి, 18న రామయ్యకు పట్టాభిషేకం వైభవోపేతంగా నిర్వహించనున్నారు. ఈ మేరకు శ్రీరామ నవమి ఆహ్వాన పత్రికల పంపిణీ కార్యక్రమానికి ఆలయ ఈవో, అర్చకులు శ్రీకారం చుట్టారు. హైదరాబాద్లో సీఎస్ శాంతికుమారి, ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులను కలిసి ఆలయ ఈవో ఎల్.రమాదేవి అర్చకులతో కలిసి పత్రికలు అందజేశారు.

**ఆలయంలో రేపటి కార్యక్రమాలు**

హోలీ పౌర్ణమి సందర్భంగా స్వామివారికి సోమవారం సహస్రధారలతో కనుల పండువగా అభిషేకం నిర్వహిస్తారు. తర్వాత స్వామివారిని వెండి ఊయలలో వేంచేపు చేసి డోలోత్సవం చేపడతారు. ఆస్థాన హరిదాసులు భక్త రామదాసు, తూము నరసింహాదాసు కీర్తనలు ఆలపిస్తుండగా.. నక్షత్ర, కుంభ తదితర హారతులను స్వామివారికి సమర్పిస్తారు. హోలీ పండుగను పురస్కరించుకొని స్వామివారికి వసంతోత్సవం నిర్వహిస్తారు. సాయంత్రం తాతగుడి సెంటర్ వరకు స్వామివారి తిరువీధి సేవ నిర్వహిస్తారు. అలాగే హోలీ పండుగ రోజు రామయ్య పెళ్లి పనులకు శ్రీకారం చుట్టనున్నారు. మిథిలా స్టేడియం ఎదురుగా ఉన్న ఉత్తర ద్వార దర్శనం వద్ద పసుపు కొమ్ములు దంచుట, తలంబ్రాలు కలుపుట తదితర పనులు చేపడతారు. దీంతో స్వామివారిని పెండ్లి కుమారునిగా చేసినట్లు భక్తులు భావిస్తారు.

# నేతాజీ యువజన సంఘం సేవలు ప్రశంసనీయం: కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్



**పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:** నేతాజీ యువజన సంఘం సేవలు ప్రశంసనీయమని కుతుబుల్లాపూర్ కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్ అన్నారు. పాల్వంచ పట్టణానికి చెందిన నేతాజీ యువజన సంఘం అధ్యక్షుడు ఎస్.జె.కె. అహ్మద్ ను మేడ్చల్ జిల్లా బాచుపల్లి లో కాంగ్రెస్ సీనియర్ నేత రామా గౌడ్ ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మానవసేవే మాధవసేవగా భావించి గత 30 ఏళ్లుగా అహ్మద్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ప్రశంసనీయమన్నారు. అహ్మద్ నేతృతంలో మరెన్నో సేవా కార్యక్రమాలు చేపట్టాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

# వంకాయలపాటి మృతి పట్ల సంతాపం తెలిపిన కొత్వాల



**పాల్వంచ, మార్చి 24, ప్రజాజ్యోతి:** పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ మాజీ వైస్ చైర్మన్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంకాయలపాటి మురళీకృష్ణ (మెడికల్ షాప్ మురళి) అనారోగ్యంతో మృతి చెందారు. ఆదివారం పాల్వంచ మున్సిపాలిటీ పరిధిలోని అయ్యప్పనగర్ మొర్వెల్ అపార్టుమెంట్ లో ఆయన భౌతికకాయానికి ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్, పాల్వంచ కో ఆపరేటివ్ సొసైటీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి, సంతాపం తెలిపారు. రైతులకు ఎప్పుడు అందుబాటులో వుంటూ వంకాయలపాటి చేసిన సేవలను కొత్వాల కొనియాడారు. ఈ కార్యక్రమంలో సొసైటీ డైరెక్టర్ కనగాల నారాయణ, పైడిపల్లి మనోహార్, పైడిపల్లి మహేష్, నల్లమల్ల సత్యం, గండు భరత్ తదితరులు పాల్గొన్నారు.

# లేప్రోసి సర్వే విజయవంతం



**మణుగూరు రూరల్, మార్చి 24, ప్రజాజ్యోతి:** ప్రాథమిక ఆరోగ్య కేంద్రం – మణుగూరు పరిధిలో గల అన్ని గ్రామాల్లో ఆదివారం లేప్రోసి సర్వే విజయవంతంగా ముగిసింది. మార్చ్ 11 నుండి 24 తేదీ వరకు 14 రోజుల పాటు గ్రామ గ్రామాన ఇంటింటా సర్వే నిర్వహించి అనుమానిత కేసులను ఆరోగ్య కేంద్రానికి పంపించామని, ఎటువంటి లేప్రోసి కేసు నమోదు కాలేదని నిర్ధారించారు. ఆశా కార్యకర్తలు 14 రోజుల పాటు విజయవంతగా సర్వే ను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విజయ కుమారి గ్రామస్తులు పాల్గొన్నారు.